ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ మేనెల 25-వ తేదీ, ఆదివారము

పుత్రకామేష్టి

రచన: శండిల

వారి విభిన్న స్వరూపాలలోవున్న ఒకే ఒక దివ్య ప్రపంతియొక్క శాఖలు. ఆయన శుద్ధ శ్రోత్రియవంశంలో జనించినా అధునిక విద్యాభ్యాసంలో ఆరితేరినవాడవడంవల్ల సంస్కార ప్రియుడువలెనే అగుపిస్తాడు కాని మార్పు అనేదాన్ని వాడవడిపోస్తేనే గాని అంగీకరించవద్దంటూ వుంటుంది, అతని హృదయం. బి. యే. ప్యాసైనాడు ఉద్యోగ బాంధలేకుండా ఉన్నముప్పై యిరవాల మూగాణీ స్థిరంచేసుకుని వ్యవసాయంలోనే వుంటూ కాలం గడుపుతున్నాడు వ్యవహారక్రమంలో సిద్ధహస్తుడు

శాస్త్రి జన్మరీతి సిద్ధించిన ప్రయోజకత్వంవల్ల గ్రామంలో మంచి పలుకుబడిని సంపాదించాడు ఊళ్ళో దేనికైనా అతడు ప్రమాణం యే తగవు తటస్థించినా, వాదోపవాదాలు వచ్చినా తుదినిర్ణయం శాస్త్రిదే 'శంఖువు లోనిదగాని తీర్థం కాదన్నట్లు, మంచి రసజ్ఞుడు బాగా పూహించి పిల్లని పడికట్టే తూచి న్యూనాధిక్యాలు ప్యాసైనదైనా లలితని వరించి ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.

లలిత చక్కగా చదువుకొన్నది. భర్త హృదయాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంది. కొద్ది విషయాలలో అతని ప్రవృత్తి ఆమెకు వింతగా తోచినా సర్దుకుపోయే గుణం ఆధునిక నాగరిక ప్రపంచంలో పెరిగి పెద్దదైంది. నవభావాలూ, అభ్యుదయ సాహిత్యం ఆమెను బాగుగా ఆకర్షించాయి. వాటి నెంతగా ప్రేమించినా భర్త ప్రవర్తనకు ఆటంకంగా వుండనంతవరకు మాత్రమే వాటిని పరిమితం చేసుకుంది. ఆమె హృదయం ప్రతిదాన్ని తార్కికంగా పరిష్కరింపగోరుతుంది. మాతృకకు ప్రమాదం కానంతవరకు సుఖమంగా వుండేమార్పును దేన్నైనా సంతోషంగా సమాజం స్వీకరించాలని ఆమె ఆశిస్తుంది. హృదయంలో కళాభిరుచి వెలుగొందుతూంది. భావకవిత్వం, కథాకల్పన అంటే ఆమె చెవిగోసుకొంటుంది. సంసారచక్ర సంచలనానికి అడ్డురాకుండా యెప్పటికప్పుడు తన భావ ప్రసూనాల్ని వాడిపోకుండా నిత్య యౌవనంతో దీపింపజేస్తూ వుంటుంది. అలానే లలితంగా అదను దొరికినపుడు శాస్త్రి హృదయానికి కొప్పి కలుగకుండా, అతనికి తెలీకుండానే అతనిలో మార్పు తెవడానికి ప్రయత్నిస్తూవుంటుంది ఆమె హృదయం.

లలిత పైకి నిర్మలంగా కనుపిస్తూ హృదయాంతరాళాల్లో అంతర్వాహినుల్నీ, నిత్యసంఘర్షణాలనీ గలిగివున్న మహాసాగరం. భర్తయొక్క ప్రవృత్తిని కిల్మ పరీక్షచేసి మంచి సహృదయంతో స్వీకరించి పెడుగును కడిగి పారెయ్యాలని చూస్తుంది. అతని నిత్య కర్మలూ, ధర్మాన్ని గూర్చిన అతని అభిప్రాయాలూ, తనకు ప్రతికూలించిన పనిపించే అతని విశ్వాసాలూ ఆమెను కలచివేస్తూ వుండేవి. ఒక్కొక్కప్పుడు మతివిశ్వాసాలపట్ల శాస్త్రి ప్రకటించే గుడ్డినమ్మకాలకు చిరునవ్వుతో బాహ్యసుముఖత్వాన్ని వ్యక్తంచేసేది. అతడు ఆ మందహాసాన్నే ఆమె హృదయపూర్వక స్వాగతంగా స్వీకరించి మురిసిపోయేవాడు. అతని అమాయికత్వం ఆమెను నిత్యం ఆందోళన పెడుతుంది. దానివల్ల అతనిపట్ల ఆమె ప్రేమ ద్విగుణీకృతం అవుతుంది. భర్తయెడ జాలి, అతనిలో యెప్పటికైనా సంస్కారం తీసుకురావాలనే ప్రాధేయపడ్డారు. ఆయన మంత్రించి ఆశీర్వదించనేనా లేకుండా ప్రపంచానికి. బహుశా భగవంతుడు సైతం తమ

పుత్రకామేష్టి

2

శ్రావణమాసంలో ఒకనాటి సంధ్యవేళ-పల్లెపడుచులు ఊడుపునుంచిమళ్లి ఇళ్లకు వస్తున్నారు. ప్రొద్దున్న తొమ్మిదిగంటల నుంచీ పాయంత్రం ఆరుగంటలదాకా మడిలో నడుంవంచి పొలంలో ఊడ్చివచ్చి శాస్త్రిగారి యింటిముందు ఆగారు కూలిరోపం. కొపరికొపరి కూలి తగ్గించి యిస్తాడు శాస్త్రి. ఆసేక కారణాలవల్ల శాస్త్రిని వాళ్లు యేమీ అనలేరు చదువొచ్చిన బహు కొద్దిమందిలోనూ శాస్త్రి ఆ వూళ్లోనిధి చిన్నపనికీ చిలికపనికీ ఆపరాకువస్తాడు ఆయన. ఊళ్లోఅందరి దగ్గరికన్నా తక్కువకూలి యిచ్చినా సంతృప్తితో ఇల్లిపోతారు. వాళ్లు కూలిపుచ్చుకొని సుసుపట్లో నెట్లుతూన్న వాళ్లని లలిత పలకరించింది వాళ్లకు కూలి తక్కువైనా సంతోషంగా వెళ్లడం ఆమెకు ఆశ్చర్యం కలిగించింది. విద్య, గౌరవం, పెద్దరికం వీటికెపంతో మోపగింపబడే అమాయిక ప్రజలను చూచి జాలిపడింది కండలు పిండుకొని కష్టించినా కూలి కిట్టుబాటుకాదు వాళ్లకి. నోరెత్తి అడగలేనివాళ్లు, భర్తలుంటే అనేక సందర్భాలలో డబ్బుమిగిల్చి యేడవకా ప్రీత్యర్థమో ఖర్చుపెడతూంటాడు. న్యాయంగా కష్టించే నిరుపేదలను మూడ్చి ధర్మంపేరిట వంచించే అగ్రకులను మేపుతూన్న తన తోటిసమాజికుల్ని చూచి ఆమె లోలోన అసహ్యించుకొనేది. ఇలానే ఊడ్పులు, కోతలు, నూర్పిడులు యిత్యాదికార్యాలలో శాస్త్రి తన పొదుపరితనం ప్రకటించి తన ప్రయోజకత్వానికి తిప్పకుండా మురిసి లలిత తన్ను మెచ్చుకుంటూ వుంటుందని తృప్తిపడతాడు.

మఱునాడు సాయంత్రం గ్రామంలోకి యెవరో వేరువడినవి ప్యాములవారు వేంచేశారు అలాంటివాళ్లు ముందుగానే శాస్త్రి పేరువిని ఆయన యింటికివస్తారు. ధర్మంపట్ల అనక్తి చూపేవాళ్లంటే చెవిగోసుకుంటాడు శాస్త్రి స్వాములవారికి స్వాగతంపలికి యింటికి తీసుకువచ్చాడు ఇంట్లో లలిత తక్కతతిరగులు లేవు. గృహగౌరవం నిలబెట్టడానికి స్వాములవారికి కావలసినవన్నీ ఆమెయే అమర్చవలసి వచ్చింది. హృదయంలో యిచ్చం లేకపోయినా ఆమె ఆయనకు సేవచెయ్యాడం తప్పిందిగాదు. శాస్త్రి భక్తిని స్వాములవారు పసిగట్లకనియారారు

రెండురోజులపాటు విడిదిచేశారు స్వాములు. ఊళ్లో ఆబాలగోపాలం ఆయనపాదాలకు శిరసునుదాల్చి పూజ చేశారు. కోరికలను సిద్ధింపచేయమని ఆయన్ని ప్రార్థించారు. ఈ తంతు అంతా చూచిన లలితహృదయంలో నొకవంకహాస్యమూ, మరొకవంక కరుణా జల్లిచిరిశాయి ఊళ్లో మీసాలు మెలివేసిన పెద్దలు, కండలుబలిసినయువకులు అంతా ధర్మం పేరిట అవతరించిన ఆ స్వామిని స్తోత్రం చేస్తుంటే ఆమె నిస్తుపోతోంది. వారిలో శాస్త్రి పట్ల శిష్యుడు. స్వాములవారు వెళ్లిపోయే టపుడు శాస్త్రి ఆయనను తనకు పుత్రప్రాప్తి సిద్ధించేవరం ప్రసాదించమని ప్రాధేయపడ్డారు. ఆయన మంత్రించి ఆశీర్వదించనేనా లేకుండా ప్రపంచానికి. బహుశా భగవంతుడు సైతం తమ విభూతియిచ్చి లలితను మింగమనిచెప్పకున్నాడు. పచ్చేవేపచిగురో బ్రహ్మకపాలం సందర్శించి తీర్థయాత్రలు సేవిస్తే పుత్రసంతానం ప్రాప్తిస్తుందని తలచిచ్చాడు కాపరానికివచ్చి పదేళ్లయినా లలితకు కానుపులేదు ఎవరైనా చెలు కిమ్మంటుచేసి తన స్థిరాస్తి కొమ్ము కానుకా అని శాస్త్రి మనస్సులో యెక్కడనుంచో బెంగ మొదలైంది. తారకమంత్రం పుపదేశించి స్వాములవారు వెళ్లిపోయారు. శాస్త్రి విభూతిని స్వీకరించమని లలితకు జరిగిన దంతా విన్నవించాడు. లలిత లోలోన నవ్వుకొని విభూతిశాస్త్రి చూడకుండా గారిలో ఉప్పన ఊదేశి ఊరుకొంది. మఱునాటినుంచే ఉత్తరాది యాత్రకు సన్నాహాలు ప్రారంభించాడు. శాస్త్రి-లలితమాత్రం తోడు రానని స్పష్టంగా చెప్పేసింది. మొదట్లో యిది శాస్త్రికి నచ్చకపోయినా తర్వాత మనసు తిరగేసుకున్నాక అదిమేలే అనిపించింది తనొక్కడూ అయితే సూక్ష్మంగా తేల్చుకురావచ్చు వనుకొని వేసవిలో బయలుదేరడానికి స్థిరపర్చుకున్నాడు.

3

కోతలూ, కుప్పనూర్పిడులూ అయిపోయాయి. ధాన్యం గాదుల్లోనింపి తాళాలు బిగించినీసుల వేసేశాడుశాస్త్రి. క్రమంగా హేమంత శిశిర ఋతువులు గతించాయి. వసంతం ప్రవేశించి శాస్త్రి హృదయంలో నూతన వాంఛలను చిగురింపించింది. పెళ్లయి పదిసంవత్సరాలుపై దాటింది. స్నేహితులు వారి ఆశీర్వచన ప్రభావంవల్ల పుత్రుడు కలుగుతాడని అతనిలో విశ్వాసం దృఢపడింది శుభముహూర్తాన ఉత్తరాది యాత్రకు ప్రయాణం కట్టాడు. సంతోషంతో యాత్రలకు పంపించిన భర్తను లలిత. అతని ఊహలు తనకు పడకపోయినా కించిత్తయినా అతనికి నొప్పి కలిగేపని ఆమె యెన్నడు చేయదు. చేసినా అతనికి తెలియనివ్వదు. అట్టి ప్రవృత్తితో వాదోపవాదాలు నిష్ప్రయోజనం అని ఆదిలోనే ఆమె గ్రహించింది. అతని బలహీనతలను పేటికైనా గుర్తించి మానుభూతిని సహితం మందహాసంతో వ్యక్తం చేస్తుంది. భార్యను విడువలేక విడిచి ఎన్నో విషయాలపట్ల బహుజాగ్రత్త అని హెచ్చరిస్తూ శాస్త్రి బయలుదేరాడు. అతడు ఊరు విడిచిన రెండు మూడు రోజులదాకా లలిత హృదయంలో అతన్ని గూర్చి అలాంటి వ్యక్తుల్ని గూర్చి యేవో భావాలు కలద్రొక్కుకున్నాయి "ఆస్తిపాస్తులను చక్కదిద్దడంలో, అర్థవలో, ప్రజల్లో పనుకబడి సంపాదించడంలో వీరు యెంత చతురిమను చూపుతున్నారు. దమ్మిడీ దగ్గరనుంచి జాగ్రత్తగా లెక్కపెడతారు కూలివాళ్లకు రోజుకూలి ఇవ్వడం లగాయతు తలక్రిందుగా లెక్కలు గుణిస్తారు. దావాలు కోర్టు వ్యవహారాలు యిత్యాదుల్లో యెంతటివాణ్ణైనా యిట్టే లొంగదీస్తారు. కొందరు యీ బాపతువాళ్లే దార్శనాలు చేయించడంలో, ప్రజల ద్రవ్యం అపహరించడంలో మానవత్వాన్నే అవమానపరిచే నీచస్థితికి దిగజారుతున్నారు. స్వార్థం విషయంలో దేశం ప్రజలూ చిక్కని దాంపత్యంలో యీ కొంతకేనా సంస్కారం తీసుకురావాలనే



మద్రాసు ప్రభుత్వ గ్రామాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు కరప గ్రామంలో పి. ఆర్. కాలేజి విద్యార్థిసంఘ సేవాసమితి నడుపుతున్న వయోజన విద్యాకేంద్రాన్ని దర్శించినప్పటి చిత్రం.

అనుకూల దాంపత్యం అంటే అనూయను ప్రకటిస్తున్నాడా?

ఇలా ఆలోచించే అతని నిశ్చలత్వాన్ని ఏదో శబ్దం భంగపరిచింది చుట్టూరా కలయచూశాడు కటిక చీకటి అలుముకొనివుంది. అగ్ని దేవుడు మాత్రం శూన్యాకాశంలోకి నాలుకలు చాస్తున్నాడు. ఆ కొద్దిపాటి వెలుతురూ చీకటిని చీల్చడానికి విశ్వప్రయత్నం చేస్తోంది. మళ్లీ శబ్దం నిశ్శబ్దాన్ని భేదించింది ఆక్రమంలో వెనుక ప్రక్కన యెవరో దేన్నో తొడుతున్నట్లు గ్రహించాడు. ఈ నిశీథంలో ఆశబ్దానికి కారణం? పరిసరాల్లో అందరూ గాఢనిద్రలో మునిగివున్నారు. నెమ్మదిగా తేలాడు శాస్త్రి. మెల్లగా అడుగులేసుకుంటూ వెనుకనైపుకు మళ్లాడు. కొంచెంయారాన నెగడిమండుతోంది. క్రీనీడను కొందరనుగుర్తుపట్టగలుగుతున్నాడు గడ్డాలు వారు సన్యాసులని నెమ్మదిస్తున్నాయి. యింతరాత్రివేళ యిక్కడ సన్యాసులుదేన్ని కొడుతున్నారు. శాస్త్రి ఆలోచిస్తూ తనకు తెలియకుండానే పదిగజాలు నడిచాడు.

అక్కడ దృశ్యం అతన్ని చకితుణ్ణి చేశింది సన్యాసులు ఎవరినో వ్యక్తిని పిడుకోబెట్టి రాళ్లతో కొడుతున్నట్లు గుర్తుపట్టాడు శాస్త్రి కళ్ళు జలదరించింది. కొళ్ళు తడబడుతున్నాయి సన్యాసులు హత్యాప్రయత్నంలో వున్నారా? అయితే దానికి కారణం? వారి చేతిలో దారుణంగా హత్యగావింపబడే ఆ నిర్భాగ్యుడెవడు? అతనిపూర్వాపరాలు దరీ అంతూ లేదు. క్రమంగా నెగడికి జాల్లు గజాల దూరంలో ఆగిపోయాడు.

"ఎవరూ" ఎదుటనున్న సన్యాసులలో ఉన్న తాపసానిని డొకడు ప్రశ్నించాడు. అతనికంఠంలో కర్కశత్వంగాని శాత్రంగాని లేవు శాస్త్రి నెమ్మదిగా తన్ను యెరుకపర్చుకున్నాడు. దగ్గరగావెళ్ళి వణుకుతో నిల్చున్నాడు. ఒక సన్యాసిని వెల్లకిల పరుండబెట్టి శిరస్సుపై కొబ్బరికాయలతో కొడుతున్నారు పడుతున్న మనిషి శవప్రాయంగా వున్నాడు. అతడు హత్య గావింపబడ్డాడా? లేకుంటే కించిత్తైనా బాధను వ్యక్తం చేయడు తప్పనిసరి అంతటి భీభత్సం జరుగుతూంటే. అతనికి యేమీ తోచలేదు.

సన్యాసులు తమ పనిలో లీనమయ్యారు. శాస్త్రి నెమ్మదిగా తన స్థలం చేరుకున్నాడు. ఆ సంఘటనను గూర్చి ఆలోచిస్తున్నాడు. సన్యాసులు పాత్వికులంటారే మరి ఇదేమిటి-మేధస్సు ప్రకృతి నుంచి దూరమై శాస్త్రసమ్మతి ప్రమాణాలవైపు మళ్ళుతోంది. రెండు మూడు పొద్దు తనతో ముచ్చటిస్తూ యెవరో యోగులు చెప్పినట్లు తోచింది. సన్యాసులు నిర్యాణం పొందినపుడు యోగనిష్ఠలో వుండగా అగ్నియోగంవల్ల కపాలమోక్షం పొందుతారు. అలా పొందలేని సందర్భాలలో వారిశవాల ఫలప్రయోగంవల్ల యితరులు కపాలమోక్షం పొందిస్తారు. మళ్ళీ తేచాడుశాస్త్రి. తనఊహను స్థిరీకరించుకోవాలనుకున్నాడు. యీమార అతనికి ధైర్యం కలిగింది సాహసంతో తేచి చరచరా సన్యాసులున్న స్థలానికి వెళ్లాడు.

ఉన్నతాసనా సీనుడైన సన్యాసిని తన సందేహంగూర్చి ప్రశ్నించాడు. అతడు శాస్త్రికిగల విజ్ఞానానికి సంతోషించాడు "శాస్త్రిజీ! యీయన కొక మహా యోగిపుంగవులు. ముప్పయి సంవత్సరాలనుంచి తపోనిష్ఠలోవుండి యోగసాధనలో నిర్యాణంపొందారు మేమంతా యీయన శిష్యులం శిష్యధర్మ ప్రకారంగా మేం యీయనకు అంత్యక్రియలు నెరవేరుస్తున్నాం' అన్నారు.

వారి నియమపాటవానికి శాస్త్రి హృదయపూర్వకంగా అంజలిఘటించాడు. తిరిగి తన స్థానం చేరుకోడానికి బయలుదేరాడు "యోగిపుంగవులు యెంతటి అద్భుతం! యోగముద్రలో తపస్సాధనలో ఆత్మ పరమాత్మలో లీనంచేసికొన్నారు" శాస్త్రి భావం పరిమార్థించుంది క్రమంగా లౌకిక

(రం-వ పేజీ చూడుడు)

శ్రీ వినోబా భావే అమూల్య సందేశము

శ్రీమతి డి. యస్. విద్యాదేవి

వినోబాజీ నామము ఈనాడు అబాలగోపాలము స్మరించుచున్నారు మహాత్ముని ఆదర్శములయెడ ఆయనకుగల భక్తిశ్రద్ధలు ఆచరిచల విశ్వాసము, అహింసాత్మకముగ అత్యంత క్లిష్టమగు భూసమస్యను పరిష్కరించుటకై కంకణము కట్టుకొని దేశమంతా పాదయాత్ర చేయుటలో ప్రకటమగుచున్న ఆయన కార్యదీక్ష ప్రజలను ఆకర్షించుటలో ఆశ్చర్యమేమున్నది? యీ మహాయజ్ఞికి ప్రారంభించిన మహాయజ్ఞములో కొద్ది రోజులపాటు పాల్గొనగల భాగ్యం నాకు కల్గినది.

ఆవాళ ఆదివారం. ఉత్తర హిందూస్థానములోని సేవాపురి గ్రామంలో గాంధీ ఆశ్రమ ఆవరణలో నేను నిద్రిస్తున్నాను. 3 గంటలకు ఘంటానాదం విని కేకలు లేచాను. ఒక అరగంటలో సామాను సర్దుకొని బుజమున ఒకపంచి, చేతిలో ఒక టార్చిలైటు ప్రార్థన పుస్తకం తీసుకొని ఆశ్రమం కొసమున్న వినోబా కుటీరము చేరుకున్నాము. అప్పటికే చాలామంది చేరారు అక్కడ. వినోబాజీతో వెళ్ళనున్న పార్టీవారందరూ సామానులపై పేర్లు వ్రాసుకొంటున్నాము. ఇంతలో నాలుగుగంటలు కొట్టటం క్రమదర్శనమణి గోవిందహరి' అన్న శబ్దంవినిపించటం ఒకేసారి జరిగాయి. వినోబాజీపై నామస్మరణ తెలంగాణాయాత్రలో ప్రారంభించిన విషయం బహుశా పాఠకులకు విదితమే. ఎక్కడ సామాను అక్కడ బదిలీ మేమంతాకూడా పరిగెత్తివల్లి కలుసుకున్నాము. మామూలు ఒక ఒందనుంది ఆశ్రమవాసులు గ్రామస్థులు కూడా వెంటనడుస్తున్నారు ఒక 50 గజాలు నడచినంతనే ప్రార్థన ప్రారంభమైంది ఆ దుస్తూ నే సాగు ప్రార్థన హిందీలోనే జరిగింది. వినోబాజీ ప్రార్థన ప్రాంతీయ భాషలో ఉండవలెనని లేకున్న, ప్రజలు అర్థం చేసుకొనలేరని చెప్తుంటారు. ప్రార్థనలో సన్నాకర్షించింది 'నామావళి' దీనిని వినోబాజీ చేకూర్చారు. ప్రపంచమునందలి మహాపురుషుల నామములన్నిటిని ధర్మములన్నిటిని చేర్చి వ్రాసినది.

ప్రార్థనానంతరము ఒక్క క్షణం ఆగి వెంటనడుస్తున్న గ్రామస్థులకు నమస్కారంచేసి, తిరిగి నడక ప్రారంభించారు. 6 గంటలవరకు నిశ్శబ్దముగా అంతఃకారములో, 6 మైళ్లు వేగంతో వినోబాజీ బాణంలా దూసుకుపోతూంటే, జారిలోనున్న గ్రామములందలి ప్రజలు పూలమాలలతోను, జయజయనినాదాలతోను రామనామ స్మరణచేస్తూ భక్తితో బారులుతీర్చి నమస్కరిస్తూ స్వాగతం ఇస్తుంటే హృదయం కగుర్పాటు కొందుతుంది శ్రీరామాయణమునందలి రామచంద్రుని దక్షిణాపథయాత్ర జ్ఞప్తికి తేకమానదు.

ప్రతిదినము ఒక్కొక్క గ్రామం సుమారు 15 మైళ్లు నడచి వెళ్తుంటారు దారిలో 6 గంటలకు రోడ్డుప్రక్కనే తూర్పుని ఫలహారంచేసి నడక తిరిగి ప్రారంభిస్తారు. సుమారు 6 గంటలకు గ్రామం చేరుకుంటారు. దినమంతా గ్రామస్థులతో చర్చలు జరిపిన పిమ్మట సాయంకాలము 6 గంటలకు సూర్యయజ్ఞముతో ప్రారంభమౌతుంది అరగంట నడకినపిమ్మట వినోబాజీ తమ సందేశము ప్రజలకు సులభశైలిలో అందజేస్తారు ఆయన జ్ఞానము అపారము-గంగాప్రవాహము మించినప్రవాహము ఆయన వాక్పాటవము-ప్రజలు తన్మయులైనవి మంత్రముగ్ధులవలె భూదానము చేస్తుంటారు ఇప్పటికి 7 నెలల కాలములో లక్షఎకరాలు పైగా ఇలా దానము చేయబడినదన్న వినోబా వాక్శక్తి ఎంతో శీఘ్రమైనదో మనము అర్థంకొగలము-దూరదూరగ్రామాలనుండి, గొప్పయనక బీదయనక, ధనవంతులు ఉదారముగ పెద్దమొత్తములు దానముచేస్తు సామాన్య భూస్వాములు తమకుగల ఒకటి రెండు ఎకరముల భూమినుండి, ఉదారభక్తియన్నట్లు కొద్దిపాటి భూమి దానముచేసి తమ శ్రద్ధాభక్తులను ప్రకటించుచున్నారు.

ప్రజలను ఈ విధముగా ఆకర్షించుటకు ఈ మహాయజ్ఞములోగల విశిష్టత ఏమిటిఅన్న ప్రశ్న మనకు తట్టక మానదు. ఈ ప్రశ్న మనం అర్థంచేసుకొనవలెనన్న ఈ నాటి దేశపరిస్థితి ప్రపంచ పరిస్థితి మనము పరిశీలించవలసి యుండును.

హిందూదేశము స్వతంత్ర దేశమై మూడు సంవత్సరములైనది. కొన్ని దేశంలో ఎవటూ శాంతి సుఖములు కొనగావు. ప్రజలకు తినుటకు తిండి కట్టుటకు బట్టకూడా కరువైనవని, విద్యఅరోగ్యములకు సరియైన ఏర్పాట్లులేవు. ప్రజలు ప్రభుత్వముఎడ అసంతృప్తులై ఉన్నారన్న సమంజసమే.

ఇంతియకాక దేశమున ఆర్థిక అసమానత అత్యంతముగ కొనవచ్చుచున్నది. ఈస్టుఇండియా కంపెనీ ఇచటకు రాకపూర్వము గ్రామములలో అందరూ తమ తమ వ్యవసాయములు పరిశ్రమలు చేసుకుంటూ స్వావలంబులై ఆనందముగ నుండెడివారు కొనక్రమేణ పరిశ్రమలు నశించి వ్యవసాయమె ముఖ్యవృత్తి కాగా మితిలేని జీవితావసరము లన్నియు వ్యవసాయంవల్ల వచ్చిన ఆదాయముతో కొనుక్కొనుట ప్రారంభించిరి దీని ఫలితముగ వ్యవసాయదారుని పొలములన్ని వ్యాపారస్థులు కొని భూస్వాములకొనగా, వ్యవసాయదారులు చిన్న భూస్వాములుగానో, భూమిహీనులగానో మారిపోయారు. నేడు- ఈ అసమానత దేశప్రజలు ఎంతకాలము సహింపగలరు? ప్రపంచపు వాతావరణము కూడా నేడు ఇట్టి అసమానతను నిర్మూలించుటయందు ఆసక్తి చూపుచున్నదన్న విషయం మనకందరకు తెలిసినదే. ఈనాడు ప్రపంచము-కూడా ధనవంతుల ధనరహితుల వర్గములుగా విభజింపబడియున్నది. రెంటి మధ్య ఎడతెగని వైర్యము ద్వేషము ప్రజ్వరిల్లుచున్నది. చాలకాలము ప్రపంచము ఈ స్థితిని భరింప జాలదన్న విషయం రష్యా చైనా దేశములలో జరిగిన విప్లవమువల్ల నిరూపణమైనది.

ఈ దేశపు దేశములలో ప్రబలిన సర్వమానవ సమానత్వ ఆదర్శ ఫలితముగ హిందూదేశమున కూడా విప్లవము రాగలదన్న విషయము నిస్సందేహముగా కన్పించుచున్నది. దీనికి అంకురార్పణ కూడా తెలంగాణాలో జరిగినదన్న విషయం భారతి దేశీయులందరికి తెలిసినదే.

కాన దేశమును ఈ దుస్థితి నుండి తప్పించి సమసమాజమును స్థాపించుట అత్యావశ్యకమైన పనియున్నది నిర్వివాదాంశము. దీన్ని సాధించుటకుమార్గ మేది యున్నది ఇపుడు మనము ఆలోచించవలసినది. రాజకీయ శాస్త్రము రెండు మార్గములు కొనవచ్చును. ఒకటి శాసనాధికారము ద్వారా సమసమత పొందుట రెండు హింసాత్మక విప్లవము ద్వారా సాధించుట. శాసనాధికారము ద్వారా ఈనాడు ప్రపంచదేశములలో ఇంగ్లండు ఇతర దేశములు కొన్ని ప్రయత్నించు చున్నవి పూర్తిగా సఫలులైరని చెప్పజాలము. హింసాత్మకముగా రష్యా చైనాల దృష్టాంతము తీసుకొనవచ్చును. హింసా దేశము ఏమార్గము అవలంబించును అన్నదే మనము ఎదుర్కొను చున్న ప్రశ్న.

మహాత్ముని మరణానంతరము ఆయనకు ఆధ్యాత్మిక శిష్యుడగు వినోబాజీ ఈ విషమ పరిస్థితిని అర్థము చేసుకొని భారతదేశమునకు శాంతి ప్రసాదించుటకై యత్నము చేయుట సమంజసము. అజ్ఞాతముగా 32 సంవత్సరములనుండి నిర్మాణ కార్యక్రమముద్వారా గ్రామసేవచేసిన నిస్వార్థసేవకుడు వినోబాజీ. 18 భాషలు నేర్చి దేశమునకంతకు ఆయన ఆత్మీయుడైనాడు. సంస్కృత భాషాపారంగతుడు. భగవద్గీత జీవనము-అర్థము చేసికొని జ్ఞానినులకు శైలిలో సామాన్య ప్రజలకొరకై రచనములో రచించిన మహాజ్ఞాని. ఆయన పొందిన జ్ఞానతేజము పూర్తిగా గ్రహించినవాడనుటచే హిందూ దేశమునకు హింసాత్మకముగ విప్లవము చేసి సమసమాజ యేర్పరుచుట స్వాభావికము కాదని, అనాదినుండి మనదేశము సత్య అహింసలను అవలంబించిన దేశమని, ఆ ప్రేమమూర్తియే యీనాడు కూడా మన దేశసమస్యలను పరిష్కరింప గలడని ఆయన విశ్వాసము. దీని ఫలితమే నేడు యీ మహాయోగి ప్రారంభించిన భూదాన మహాయజ్ఞము.

ఆర్థిక సమానతకు ప్రథమ సోపానము భూ సమస్యను పరిష్కరించుటయని అందరము అంగీకరింతుము. శ్రీ వినోబాజీ భూమికుబేరుల నుండి భూదానము గ్రహించి భూమిహీనులకు దానముచేయుచున్నారు.

భూమి దాన యజ్ఞశిబిరము పాఠకులకు

(రం-వ పేజీ చూడుడు)

FERGUSON
MANURE LOADER & SPREADER



KAMANI ENGINEERING CORPN. LTD.
KAMANI CHAMBERS, NICOL ROAD, BALLARD ESTATE, BOMBAY

వీరి వద్ద:
1 కమానీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, సాకర్‌మాన్‌షన్, జోన్స్ వీధి, బ్రాడ్వే, మద్రాసు-1.
డీలర్లు: కొయిలి ఫార్మింగ్ కార్పొరేషన్, వరాహపట్నం & గుడివాడ, యస్ పొన్నా శెట్టి, హోల్సేల్, సుందరం & సన్స్, 67, బ్రిడ్జి సివిక్ రోడ్డు తల్లకులంపోస్టు మధుర, ఫార్మింగ్ కెమికల్ అండ్ సర్వీసెస్, కెసెంటులోడ్డు, బిక్కింగ్ హాం పేలపోస్టు విజయవాడ 2
2 స్టేన్సు మోటార్సు (యస్. ఐ.) లిమిటెడ్, కోయంబత్తూరు - కాలికట్ - ఉదకమండలం - తిరువేంద్రం



కిర్లోస్కర్ పెట్టర్ ఆయిల్ ఇంజనులు

పంపులు, మిల్లులు, లేత్‌లు, మూవెగానుగలు మున్నగువాటికి బాగా ఉపయోగిస్తాయి. విమాత్రం తిప్పలు పెట్టకుండా, చిరకాలం చక్కగా నడచేవిధంగా తయారు చేయబడినవి. సాటిలేని పెద్ద సర్వీసు సంస్థ అండతో ఎండ్ల తరబడి బాగా నడుస్తాయి. విడిభాగాలు సర్వదా స్టాక్‌మంచి లభిస్తాయి.

పారీస్ సర్వీసు మీకు లభిస్తుంది

వివరాలకు:
పారీ & కం., లి

PARRY & CO. LIMITED
పా బా నెం. 12, మద్రాసు
పా బా నెం 208, కలకత్తా
పా బా నెం 506 బాంబాయి
పా బా. నెం. 172, న్యూఢిల్లీ

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్, విజయవాడ.

పీజను డిపాజిట్లు

హెడ్డాఫీసులోను, బ్యాంకు బ్రాంచీలలోను, పీజను డిపాజిట్లు మూడు నుండి తొమ్మిది సంవత్సరాలకు రూ. 100/- లు అంతకు పైన అంగీకరించబడును. సంవత్సరమునకు నూటికి రూ. 6—0—0లు చొప్పున వడ్డీ యివ్వబడును.

మ. సూర్యనారాయణ, మేనేజింగు డైరెక్టరు

అప్పులు

అతి సులభమైన మరతులపుద అప్పులు దీర్చాలు చేయబడును మీకు కావలసినది తెలుపుతూ జాబు వ్రాయండి. Noble Bros. Post Box No. 23, Baroda.

రేడియోలు

డ్రై బ్యాటరీ/ఎ. సి /డి సి. /7 వాల్వులు, ఆర్. సి. ఎ. లైసెన్సుగల 8 కాండ్ల అఖిల ప్రపంచపు అమెరికన్ పోర్టబుల్ రేడియోలు, కొద్ది స్టాకు మిగిలి తగ్గింపు ధర లిస్టు ధర రు. 595 అమ్ముకపు ధర రు. 298 నికరం. టెలిగ్రాం ఇవ్వండి Manocha Ltd., 61, The Mall, Lucknow టెలిగ్రాం: "Manocha" Lucknow.

బహుమతి రు 500 (గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులనుచూచి మోసపోవద్దు. అది కాళ్ళాంకితము. మా సువాసనగల "మహ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 వర్షాల వయస్సువరకు వెంట్రుకలను పల్లగా కుంచును ఇదిగాక మెదడుకు చలవనిచ్చును. "ఉన్మాదము, తలనొప్పి" వగైరా జబ్బులు రావీయదు. "జ్ఞాపకశక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా వెరిసివుంటే ఒక సీసా రూ. 3-8-0. 3 సీసాలు రూ 9-0-0 వరకు వెరిసివుంటే, ఒకసీసా రు 5-0-0 3 సీసాలు రూ 12/- పూర్తిగా వెరిసివుంటే ఒకసీసా 7/- 3 సీసాలు రూ 18/ ఇది పనిచేయదని నిరూపించిన రూ 500/-

INDRA LABORATORIES (18) P.o RajDhanwar (H.Bagh)



కాంతరిడైతల నూనె

ప్రశస్తమైన హెయిర్ టాయిలెట్ హెయిర్ టానిక్

జుట్టరల, జుట్టు పన్నమగుట, అకాలంలో వెరయుట మున్నగు పెంట్రుకల యొక్కయా తలపర్మంయొక్క అబ్బులన్నిటిని పోగొట్టును.

బెంగాల్ కెమికల్ కలకత్తా : బొంబాయి : కాన్పూర్ ఏజంట్లు: ఎ. జేకాయాగాండర్ అండ్ కంపెనీ, 41, బందరువీధి, మద్రాసు

(బహిష్కృ) ఏ హెచ్చువలన అగిపోయినను నిరపాయమైన ఋతు స్రవ రక్తిని (గవర్నమెంటు రిజిస్టరు) పేర్కొనవలో ఒక్కరోజులో తిరిగి యథాప్రకారము మొదలుపెట్టును రు 7-0-0 వంతాలు నిరోగమునకు వర్షతి శాశ్వతత్వము రూ 41- ఎల్లకాలము రూ 7-8-0. వి పి అదనం 14.

(ఒరుబీజము) పిల్లలు కాకుండా వాడు మార్గం కాలు, ఒరుబీజము, కాకరోగము, మ్రోత అలర్జీతో పెంపకే నిపారించబడును మొదటి వారుక వాడు వాడు క్రమము పోవును రు 4 లోపికి వుండు రూ 3

KAVIRAJ R N CHAKRAVARTY (A P) BHAWANIPORE — CALCUTTA 25

ప్లాకిస్టులు:- మెస్సర్సు మిలర్ అండ్ మిల్లర్, 157, బ్రాడ్వే, మద్రాసు

పుత్రకామేష్టి

(5-వ పేజీ తరువాయి)

ప్రవృత్తిలోకి దిగుతోంది. కొండల నుండి జారు నొక కోయిల పైవలినినాలుగేండ్లక్రితం హిమవత్పర్వత ప్రాంతంలో తపస్సుచేసి తిరిగివచ్చిన వొక మహనీయుడు చెప్పిన శాస్త్ర ప్రమాణం "అట్టి కపాలమాత్ర సమయంలో పగిలిన నారికేళఫలాఖండం భుజిస్తే వంధ్యత్వం వరించి నొప్పిరాక్షసి పైతం పుత్రులను కంటారు ఇదిశాస్త్ర సమ్మతం ఉద్ధృతమ్" అవాక్కు ఆయన యెంత ధీమతో చెప్పకుపోయాడు? ఈ ఊహాతిరంగం విజృంభించగానే ఆతనిలో విపరీతమైన ఆశ రేకెత్తింది. తన కళ్లయెదుట పసిపాప ఊయ్యాలలో ఊగుతున్నట్లు, తన లలిత వొడిలో తచ్చాడుతున్నట్లు తోచింది. వెనుకకు మళ్లాడు.

పట్ట శిష్యునికి తనఅభీష్టం తెలియపరచాడు. ఆయన శాస్త్రి లౌకికత్వానికినవ్వుకొన్నాడు. వారి కేళఫలాఖండంయివ్వడానికిసమ్మతించాడు. కాని స్వామిని సమాధిచేయడానికి కొంత ద్రవ్యసహాయం చేయమన్నాడు శాస్త్రి. చెయ్యి క్రమంగా జేబులోకిప్రాకింది. చీకటిలో మంటలకాంతిలో మెరస్తున్నాయి పచ్చకాగితాలు. ఒకటి, రెండు, మూడు, నాలుగు, అయిదూ కొద్దిపాటి కాగితాల జరబుర అగిపోయింది రెండు టెంకాయ చిప్పలు కవర కసిక్తమైనవి ప్రసాదించారు సన్యాసులు శాస్త్రికి చీకటిలో కనలేని యెనలేని ఆతని ఆనందసాగరం తరంగాలతో పెల్లుబికింది. సన్యాసికి నమస్కరించినిష్క్రమించాడు. కటిక చీకటి యీ దృశ్యాన్ని చూసి మునిమునినవ్వుతో ముఖం చాటుచేసుకొంది. వెనుకకు తిరిగి నడుస్తున్న శాస్త్రిని సన్యాసులు కొందరు జాలిగా, కొందరు దీనంగా, కొందరు ఆశ్చర్యంతో చూస్తూ పొగనంపారు. ప్రత్యూషంకు స్వాగతం పలుకుతూ నిశాంగనకు నిష్క్రమణం ప్రసాదిస్తున్న అసంధి ఘడియల్లో హిమవతం శాస్త్రిని జోకొట్టి నిద్రపుచ్చింది. ధర్మాసక్తి పరులచే తమకార్యసాధనపట్ల విజయం సాధించాం అని జనించిన భ్రమగల సమయంలో వుదయించే అనందం వర్ణనాతీతం.

మనస్సుకి యేదైనా భావం స్థిరత్వం పొందినట్లయితే కార్యతీవ్రత హెచ్చుతుంది. అప్పటిఆనందం మనుష్యుల్లో ఉద్వేగాన్ని హెచ్చించి కార్య దీక్షను ద్విగుణీకృతం చేస్తుంది మఱునాడుదయాన్నే శాస్త్రి ప్రయాణంకట్టి బ్రహ్మకపాల యాత్ర సుఖప్రదంగా ముగించాడు. ఎకాయెకిని గృహోన్ముఖ డయ్యాడు హిమశైలమునుండి దిగజారే గంగాప్రవాహపలె పంతోషంతో తూలిపడుతూన్న హృదయంతో యిల్లుచేరుకున్నాడు. అనుకున్న సమయం కంటే త్వరగా వేంచేసిన భర్తను అప్పటి ఆతని ముఖకవళికలను చూసిన లలిత యేదో విశేషం వుండితీరాలని యిట్టే పసికట్టేసింది. ఇంతటి తీర్థ యాత్రలో యెంతటి మహత్తర అనుభవా న్నైనా శాస్త్రి సంపాదించి వుంటాడనీ తన మనసుకుగూడా ఆ అనుభూతి కలిగేలా పనికల్పిస్తుందని ఆమె ఆనందంపొందింది. భార్యాభర్తలు ఒకరి నొకరిని చూసుకున్న తొలి క్షణం- అక్షణం ఒక పవిత్రముహూర్తం- గంగానది సాగర సంగమ సమయంలో యెలావుంటుంది. ఆ దివ్య ప్రవంతికి వారిత్వంసిద్ధిస్తే క్షణకాలం ఆ దృశ్యాన్ని తిలకిస్తే అట్టిక్షణాలు మానవజీవితం యావత్తులోనూ ఒకటో రెండో వుంటాయనిపిస్తుంది ఆ చూపు ఆగామియైన మనోజ్ఞ మానవజీవితానికి నాందీగీతం. శాస్త్రిపొందిన ఆనందం లలితకు యింకా తెలీదు. లలితప్రకటించే హర్షం శాస్త్రికిఅర్థంగాదు. మూడు నలు అమె యెన్నివిధాల ప్రకటించినా ఆక్షణంలో శాస్త్రి అది అవగాహన చేసుకోలేదు. కారణం ఆరిడు దానికై ప్రయత్నించనేలేదు.

కథతిథిని సమారాధన జరిగింది శాస్త్రి వివాహానికితర్వాత ఒక దళిదాటనాక మళ్ళీ బీద సాదలబిక్షళ్ళు లేచాయి వారియింటి ముంగిటవేయబడ్డ కమ్మనివాసనల జిమ్మే భోజ్యతాటియాకుల పందిరిక్రింద. అసలు పేదలకుపెట్టినదే పెట్టు. వాళ్ళనోళ్ళ వెంబడిసే వర్షిల్లాలి భాగ్యత్వంసంస్తుతి. "ఈసారి కొడుకుబుడితే మళ్ళీ పప్పుకూడు" అని యెగతాళిచేశారు ఒక వాడు తమవైపు జాలిగాచూసిన లలితను పల్లెపడుచులు. వాళ్ల అమాయికత్వం- ఆ చీకటిని చీల్చుకొని ఆ జీవాలు బయటపడడానికి యింకా కొన్నియుగాలు పట్టాలి. చూసి మునిమునినవ్వులు పువ్వులుగా ముడుచుకుంది లలిత ముద్దులొలికే పెదవులపై ఊరూవాడా శాస్త్రిగారి తీర్థయాత్ర కొన్నాళ్ల దాకా చర్వనీయాంశమై పోయింది. దీనితో శాస్త్రిగారిప్రయాణానికి మూడుముక్కలూ పడ్డాయి.

రోజు కొక్కటి చొ॥ వివిధ పుణ్యస్థలాలనుంచి తెచ్చిన ప్రసాదాలు రుచి చూపించాడు శాస్త్రి లలితకి. ఒక్కొక్క ప్రసాదం వెనుక ఒక్కొక్క క్షేత్రం దాన్ని అనుకొని వొకవొయ్యార మొలికించే కథ. ఆకథ చివరముత్యాల కోవలో మెరిసే కొలికి పూసలా మిరుమిట్లుగొలిపే పాపిత్ర్యం జరగడం మాట ఆటుంచి యిట్టిని సంకల్పించిన మహా పురుషునికి చేయి తిప్పి నమస్కరించాలి ఇలాగ ఏకాదశి నాడు కాశీ గడిచింది.

ఏకాదశినాడు ఉదయాన్నే లేచి లలితను స్నానంచేయమని దేవుని గదిలోకి పిలచి నెమ్మదిగా తాను భద్రపరచిన పెంకాయ చిప్పలను తీశారు. శాస్త్రి వాటి ప్రాశస్త్యాన్ని ఘనంగావర్ణించాడు. వాడు పువ్వాసముండి వాటిని సేవించమన్నాడు. పుత్ర సంతాన ప్రాప్తితథ్యం అనివాక్రుచ్చాడు లలితకి యిది మరో సమస్యగా పరిణమించింది ఆమె దీన్ని స్వీకరించడమా మానడమా? రక్తసిక్తమై, మలినమై, దుర్గంధయుతమై బూజు పట్టి యున్న కొబ్బరికాయ ముక్కలు తన కోభవి వ్యక్తుని ప్రసాదిస్తున్నాయా? ఆమె నమ్మలేకపోయింది ఇంతటి అమూల్య ఔషధాన్ని భర్త యెవరి దగ్గర యెలా తెచ్చాడు? అతడు అవుదంతం చెప్పనైనా లేదే- చెబితే భర్తకు తెలీకుండానైనా తాను వంధ్యపీడిత సోదరీలోకానికి సవివరంగా యాడ్రసువ్రాసి పంపించిపుణ్యంకట్టుకు నేదే. చాలా విషయాల్లో తన మనస్సుకు నచ్చకపోయినా భర్తకోసం తన మనస్సును వంచించి ఆమె తపసపడ్డది. యీ సాయత్రం ఆమె హృదయం దాని కెంత మాత్రం అంగీకరించలేదు. తలయెత్తి గదినంతా కలయచూసింది. భర్త బయటకు వెళ్లి యెంతసేపయిందో వెళ్లి ఆయన్ను ఈ భోగోట్టా అడిగితే శాస్త్రి బాధపడతాడేమో, లేకపోతే కథల్లో చెప్పినట్లు ఆ వివరాలు బయలు పరచిన వాళ్ళు తలబద్దలయ్యో, లేక శిలా విగ్రహాలయ్యో నశించిపోతారని చెప్పుకొని ఆ పుదంతకథానికను శాశ్వతంగా తాళం వేసి కప్పెట్టేశారేమో. ఆలోచించిన కొద్దీ ఆమెకు దుఃఖం ఆగడం లేదు. ఆమె దృష్టిలో భర్త వొక్క దూ వొక సమస్య అల్లాంటివాళ్లే సమాజంలో వున్న వేలాది ప్రజల భవితవ్యం ఒక సమస్య. ఇలాంటి వాళ్లచే కల్గుపమైన సధర్మాన్ని అపార్థంచేసుకోబడ్డ మతాన్ని యితరులు తృణీకరించారంటే ఆశ్చర్యం యేముంది?

పైట కొంగుతో కళ్ళు తుడుచుకొంది. చేతులు జోడించి శాస్త్రి తనకిచ్చిన ప్రసాదాన్ని వంటయింటి పొయ్యిలో ప్రజ్వరిల్లుతున్న అగ్నిదేవుడికి అర్పించింది. ఆ కొబ్బరి చిప్పలు రెండు అగ్నిలోబడి దగ్ధమైపోయాయి సంతానం పొందుపరుపబడ్డ దివ్యౌషధం అని తన భర్త ధర్మపడ్డ వస్తువు తార్కికవాదంతో క్షణంలో బూడిదయ్యింది ఇకముందు నుంచి మనస్సును వంచించుకొని కేవలం ఇతరులకోసమై తాను విశ్వసించని మూఢ నమ్మకాలను గుడ్డిగా పాటించగూడదని స్థిరపరచుకొంది.

ఆ వాళ్ల రాత్రిదాకా శాస్త్రి లలితను కలుసుకోవడం సంభవించలేదు యింట్లో పనులన్నీ పూర్తిచేసుకొని పడకగదిలోకి వెళ్లేసరికి శాస్త్రి ఏదో ఆలోచిస్తూ మంచంపై కూర్చున్నాడు. ఆనేక సందర్భాలలో శాస్త్రి చుదువుకొన్న వాడవడంవల్ల చదువుకొన్న భార్యకు చాలా సంగతులు వర్ణగర్వంగా చెబుతూ వుండేవాడు ప్రసాదం లలిత సేవించియే వుంటుందని ఆతని పూర్తినమ్మిక. యెన్నడూ తాను కనినిని యెఱుగని ఆనందాన్నీ తృప్తినీ శాస్త్రి పొందుతున్నట్లు లలిత గ్రహించింది ఆ చీకటిలో ఆతన్ని చూస్తున్న కొద్దీ లలితకు ఆశ్చర్యం అధికమయింది. తనవూహల్ని తనమనస్సును తన హృదయాన్ని ఆ నాడు తన సర్వస్వాన్నీ ఆక్రమించి ఆవహించి వున్నాడు. పుష్కలంగా పాలంపలించినవాడుగానీ, వ్యవహారం తనపక్షం అయినప్పుడుగానీ, లాభసాటు చేరాలు సిద్ధించినపుడుగానీ, కనీసం స్వాములవార్లు మఖాశీర్వచనాలు ప్రసాదించిన నాడైనా- అంతటి ప్రశాంతత ఆతని నిద్రలో ఆమె చూడలేదు. దిగంబరత్వంలో వున్న శాస్త్రి హృదయంలో గాఢాంధకారంలో దేదీప్యమానంగా దీపించే జ్యోతిర్గోళంవలె నాడుప్రకాశించే శుద్ధ మూఢ విశ్వాసాన్ని లలిత స్పష్టంగా చూడగల్గుతోంది. యెంత చదువుకుంటే నేం ప్రయోజనం? ఎంత ప్రభావం గలిగివున్నా లాభం? విద్య వాతావరణ ప్రయోజకత్వం ఆతని సర్వశక్తులూ ఆమె ఈహృదియం ముంగిట బానిసలైనాయి. అబలయను కొనబడ్డ లలిత ఇక్కడ సబల శాస్త్రి గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. లలిత పకపక నవ్వుతోంది. శాస్త్రిని చూసి కాదు నేటి తన సమాజంలో వేళ్లు పాతుకుపోయిన కట్టుబాటునుచూసి ఆకట్టును కక్కిక్రిందా, అబుబ్బును బలంక్రిందా తాము పూహించడమే గాక యితరుల్ని దీనుల్ని, హీనుల్ని, అమాయకుల్ని దాన్నే పటిపటిక్రింద, ప్రభావం క్రింద పూహించేటట్లుచేసి పవిత్రమైన ధర్మాన్ని అవమానపరచడం చూసి- యోచించినకొద్దీ ఆమెలో సంఘర్షణ నెలకెగింది "తాను ధర్మాన్ని విశ్వసించింది. ధర్మం ఘనతరమైనదే, పవిత్రమైనదే కాని దానికి అధిపతులం, ఆరాధకులం, నిర్వాహకులం అని పేరెట్టుకొన్న చేరి నడతలవల్ల యేవిధంగా ఆ ధర్మం పతనమైపోతోంది? ఇలాంటి యుగంలో తనలాంటివాళ్లు ఎలా గ బ్రతకడం- ఎదురీదడానికికి క్కిచాలరూ. ఆకల్మషంలోబడి కొట్టుకుపోవడానికి మనసుకిట్టదు- తనలాంటి వేలాది హృదయాల్లో బహిర్గతంగాకుండా తాళం బడ్డభావాలకు తరుణోపాయం యెక్కడో ఇలాంటి భర్తతో జీవితం సాగించితే తన ఆశయాలకు యితిలాంజలి అన్నమాటేనా? ఏదైనా మోక్ష సాధనం వుందా?" రెండు మూడు రోజులవరకు లలితకు ఇవే వూహలు. ఆమెకు కంట కునుకులేదు. తిన్నతిండి వంటబట్టడం లేదు

శాస్త్రికిమాత్రం మఱునాటినుంచీ యేదో మహత్తరవిజయం సాధించిన యోధాగ్రేసరుడిలావుంది లోలోన తనభార్యను పరిహసించేలోజ ఆతిరకాలంలోనే వస్తోందని యీ అనుభూతితో లలితలోదాగి జాగుడు మాతలాడుతున్న సందేహాలు పటాపంచలు కాక మానవని గర్వించాడు. ఆ మెయెప్పుడూ తనతో వాదించకపోయినా అమెప్రవృత్తిని ఆనేకసార్లు పసికట్టి అనుమానించడం ప్రారంభించాడు లోగడ దీనితో తన విజయయాత్ర పూర్తిఅయినట్లే అన్నింటికన్న ఆతని ఆనందాన్ని అధికంచేసింది. తన ఆస్తికి ఒక వుత్తరవారసుడు, తనకు వంశోద్ధారకుడు, కర్త జనించబోతున్నాడు అన్న ఆశ. ఆతనిలో గృహంలో ఒక నూతనశకం ప్రారంభిస్తుంది తానింకహాయిగా నిశ్చింతతో కాలం వెళ్ళబుచ్చవచ్చు శాస్త్రిలోని తీసంకల్ప వికల్పాలను ఒకవంక కనిపెడుతూ వుంది లలిత. (సశేషం)

రాజకీయ బాధితులకు భూముల బహూకరణ

శ్రీ వా॥ దుర్గా సదాశివేశ్వర ప్రసాద్

కాంగ్రెసు సేవలో కైళ్లకు పోయిన వారికి భూములను బహూకరణంగా నీయబూనినది వెనుకటి ప్రభుత్వం ఇప్పుడీ విషయాన్ని అచ్చకిడ్చి తలకొకమాట అంటున్నారు నేటి ప్రభుత్వమో ఆ భూమి బహూకరణపు ప్రణాళిక నాపియించివేసి. ప్రభుత్వపు ఈ నిర్ణయం కాంగ్రెసు సేవకులకు కటువుగానున్నది.

ఈ విషయమును అటు ప్రభుత్వము- ఇటు కాంగ్రెసు సేవకులు- కాంగ్రెసులోబాధ్యతగల పెద్దలుకూడ పునరాలోచించుటతగును. అభిమానాలు-ఆవేశాలతో నిర్ణయములకు రారాదు పట్టుదల లపనలేకూడదు సంస్థయొక్క గౌరవము- దేశములను దృష్టిలో నుంచుకోవలె.

వెనుకటి ప్రభుత్వం కాంగ్రెసు సేవకులను సమ్మానింపదలచుటలో దోషంలేదు. అయితే ఆ పథకంలో లోపములున్నవి విచక్షణలేక కాంగ్రెసువారి కందరకూ సమంగా దానిని వర్తింపజేయు టొకలోపం. ఆ పైన అందరకూ భూములిస్తామనటం, ఆ భూములూ విలువనుబట్టిగాక విస్తీర్ణమునుబట్టి నిర్ణయించటం, మరొక పొరపాటు ఈ పథకం ఆచరణ సాధ్యంగాదని, అనేకులు-ముఖ్యంగా పెద్యాలు జాతులకు అసూయ కలిగిస్తుందని, చివరకు కాంగ్రెసు సేవకులలో సేవకులకే పొరుపులు పుట్టించవచ్చునని, తాటూకా కాంగ్రెసు అధ్యక్షుడుగా నేనప్పుడు సూచించితిని.

భూములు లేనివారు, వ్యవసాయమునందబ్రతుచుగలవారు, అయిన కాంగ్రెసు సేవకులకే భూమిబహూకరణము తగునని, వ్యవసాయాభిరుచి లేని బీద కాంగ్రెసు సేవకుల కితరవిధాల సహాయము చేయదగుననీ సూచించితిని. ఈ భూమి బహూకరణము గూడ విడి విడిగా వ్యక్తులకిచ్చుటకంటె వారిసహకార సంఘము లేర్పరిచి ఆ సంఘములకియ్యదగును. ఆ సంఘముల కార్యకర్తలుగా ప్రశ్రమించువారుగా కాంగ్రెసు సేవకులనే నియమించవచ్చు. అందుకు వారు వేరుగా భృతులనూ బొందవచ్చు. ఇందువల్ల వ్యవసాయంలో ఆధునికపద్ధతులూ ప్రచారం చేయుటకు, ఫలసాయం పెంపుచూచుటకు, వ్యయం పొదుపుచేయుటకు, వ్యవసాయపు ఆయవ్యయాల గుణకారములకు సవకాశముంటుంది ఇటు కాంగ్రెసు సేవకులకూ అటు దేశమునకూ ప్రయోజనకారి. అని సూచించితిని.

ఈ పాడు యెవరేమైనా ఆనవచ్చు. కాని మహాత్ముడు సత్యాగ్రహం ప్రకటించి త్రివిధబహిష్కారముల నుపదేశించినప్పుడు, వెనుక-ముందు తడుము కోక దేశము నారాధించు లక్ష్యముద్దితో సర్వస్వమూ మరచి రంగమునకురికి దరిద్రమును వరించిన మహనీయులున్నారు. ఇంకా పూటకు టికానాలేని కాంగ్రెసు సేవకులూ ఉన్నారు. తమకోసం త్రవ్వి తలకెత్తునన్న ఆశాకలతో ఉన్నది కాస్త తెగనమ్మికొనూరుల విద్యకోసరం వెచ్చిస్తున్న తలిదండ్రులు కుప్పగూలగా చదవులు కట్టిపెట్టి సమరమున కురికిన విద్యార్థులున్నారు. నిస్వచ్ఛరములో మనుగుతున్నా ఇక ప్రభుత్వపు సేవకొల్లమని కాంగ్రెసు సేవకు వచ్చిన ప్రభుత్వోద్యోగులున్నారు. నిజమాలోచిస్తే ఇట్టి వారి కంకాళములే మనస్వాతంత్ర్యపు పునాదులందున్నవి. స్వాతంత్ర్యం వచ్చిన పిమ్మట వారికి పదవులూ పొందలేదు. అందుకాశించేవారు త్యాగములు చేయలేదనుకోండి. ఈనాటి రాజకీయ పక్షములట్లు కాంగ్రెసు సేవకులకు వేతనాలిచ్చి పోషింపనూ లేదు ఆకోజులలో వారు పడిన కష్టములు వ్రాతలకందనివి. ఇంత బాధలు పడుతున్నా వారు ధర్మము తప్పినారు కారు. ఆపందంగా అనుభవించిరి. ఇట్టి త్యాగములు, కష్ట సహిష్ణువులు పూజనీయులు కారా వారినిపక్కరించుటంటే స్వాతంత్ర్యేచ్ఛను పక్కరించుటే.

అయితే ఇట్లు త్యాగంచేసిన వారిలోనూఆర్థికంగా అంతరంతరములున్నవి అగర్భ శ్రీమంతులు మొదలు అప్పదరిద్రుల దాక ఉన్నారు. కనుక నీ సత్కారములలోనూ అంతరములుండక తప్పదు. ఈసత్కరించుటలో లక్ష్యమేమిటి? నిష్పచ్ఛరముతో కుమారిల్లిన నాటి కాంగ్రెసు సేవకులు నేడైనా కొంత సుఖజీవనం చేస్తారని. ఆనాటి కాంగ్రెసు సేవకులలో నేడు జీవితములు బాసినవారున్నారు వారికుటుంబములూ ఈబహూకరణమున కర్హులే

పోతే కాంగ్రెసు సేవలో త్యాగం చేసినవారన్న మాత్రాన బహూకరణముల కాశించుట భావ్యంకాదు. జీవయాత్ర నొకపాటిగా గడుపుకొనుటకు ఉపపత్తియుంటే ఈసత్కారములకు చేయి చాచుట న్యాయంకాదు. ప్రతిఫల మాశిస్తే అది త్యాగమనిపించుకోదు అందులో ఉపపత్తి యుండితేనే అపకీర్తగదు ఇలాటి అభిలాష కాంగ్రెసు లక్ష్యానికి ధూరమే ఒకవంక భూసంపద పంచవలెనంటూ ఉపపత్తి ఉంటే భూముల కాశపడట పొసగియుండదు.

అందువల్ల ఒక అరకపాలం (షుమారు 20 యకరాల మెరక) గలవారెవరూ ఈభూమి బహూకరణముల కాశింపరాదు అంతకు తక్కువగా భూమి గలవారు ఇట్టి బహుమతుల పొందుట న్యాయమే మాగాణి భూమి విలువను బట్టి ఈదామాపాను లెక్కించి తగ్గించవలెను. ఇంతకు పైగా భూవసతి గలవారుగాని ఇతరరంగములలో వేరు తీరుగా ఉపపత్తి గలిగి జీవితము గడుపుకొను స్థితి గలవారుగాని ఈ భూబహూకరణము విడివరకే పొందియుంటే వారు వాటినితిరిగి ప్రభుత్వ పరము చేయుట ధర్మము. వీటిని ప్రభుత్వం తిరిగి తీసుకోవటమునకు చట్టసంబంధమైన చిక్కులుండవచ్చు కనుక ప్రభుత్వమును కాంగ్రెసు సంస్థను, గౌరవింపవలెనంటే బిచ్చికంగా వాటిని ప్రభుత్వ పరం చేయుటతగును. ఇట్టి త్యాగబుద్ధిని కాంగ్రెసులోని సంపన్నులలో పురికొల్పుట కాంగ్రెసు పెద్దల కర్తవ్యం ఇది వారి నైతిక బాధ్యతకూడ. అవసరమైతే కాంగ్రెసు అగ్రనాయకు లిందుకు తగినట్టుగా కాంగ్రెసు నియమములు మార్చియైనా వారిచేనీనైతికధర్మం నిర్వహింప చేయవలెను.

ఇంకా బహూకరించిన భూములన్నీ ఒకే తీరుగాలేవు. అసలీ బహూకరణం వ్యవసాయం కోసరంగదా ఉద్దేశింపబడినది. అయినప్పుడు పట్టణాలలో ఇండ్లస్థలం పట్టేలలోపాటి దిబ్బలు, బహూకరించుటేమి న్యాయం వాటివల్ల ఆ బహూకృతులు చాలా ఆర్జించుట సహజం ఆకొద్ద పెద్ద ఆస్థి అమర్చిపెట్టినట్టు కాగలదు అట్టి భూములుగాక సామాన్యపు వ్యవసాయపు భూమిలో బహూకృతులైన కాంగ్రెసు సేవకులకిది కటువుగా నుంటుంది. సామాన్యపు భూమి పొందిన వారిలోనే ఎక్కువ కష్టములను భరించినవారు- త్యాగులు ఉండుట, ఈ విలువగల భూములు పొందినవారిలో ఉపపత్తిగల వారుండుటకూడ సంభవమే అలాంటప్పుడు ఆనేక అపాహలు కలుగును. కనుక అలాంటి ఆస్థి అమరినవారున్నూ వాటిని ప్రభుత్వ పరంజేసి న్యాయంగా తాము పొందదగినంత పొందదగును.

కాంగ్రెసు సేవకులు తాము బహుమతులు పొందుటను సమర్థించుటలో మాజీ సైనికులను సామ్యం చూపుతుంటారు, ఆ సామ్యం కొంత సబబే కాని మాజీ సైనికులలో ఉపపత్తిగల వారెరూ ఇలా భూములను కోరు పేరుగము. సామాన్యంగా భూవసతిలేని సిపాయిలుమాత్రమే కోరుదురు. ఇంకా వారూ వ్యవసాయానికే భూములను పొంది, అందుకే ఉపయోగిస్తున్నారు వ్యవసాయములో అభిరుచి లేని సైనికులు మెకానిక్‌లుగాను, డ్రైవర్లుగాను, ఇతర పరిశ్రమలలోనూ కుదురుకొంటున్నారు అట్టివారి కాయాసహకార సంఘములు పెట్టి ప్రభుత్వం సహాయ మిచ్చాను కనుక కాంగ్రెసు యోధులూ పేదవారి ఇందుకర్హులగుదురు.

అసలు ఈ పథకంలో అందరకూ భూము లిస్తామనటం పెద్దపొరపాటు భూముక్కటే వృత్తియా? అయితే తక్కిన పరిశ్రమ లేమిగానూ? భూము లెందరికిస్తారు? ఎక్కడున్నవి? ఈ పథకానికిముందే ప్రభుత్వపుభూములు చాలా వరకు పెద్యాలు జాతులవారాక్రమించిరి. వారిని తొలగించి వీరికిచ్చుటాళ సమస్యకాదా? ఆ పైన వ్యవసాయంలో అలవాటుగాని, అభిరుచిగాని లేనివారికిభూములిస్తేప్రయోజనం? అది వారికిగాని, దేశసంపద పెంపుకుగాని హితముగాదు.

అందువల్ల భూమి బహూకరణమే గాక ఇతర విధాలా బీదకాంగ్రెసు సేవకుల నాదరింపదగునని అదే ఇటు కాంగ్రెసు సేవకులకు-అటు ప్రభుత్వానికి దేశానికీ ప్రయోజనకారియని నేనా పాడు సూచించితిని. ఈ కాంగ్రెసు సేవకుల పిల్లలకు వారి వారి అభిరుచులకు తగిన విద్య-పరిశ్రమలలో శిక్షణము లిప్పించుటకు ప్రభుత్వం సహాయం చేయదగును ఆతీరున వారిని చక్కని పౌరులుగాను, స్వతంత్ర జీవనం చేయువారిగాను దిద్దమని, ఇంకా కాంగ్రెసు సేవకులలో పరిశ్రమలలో అభినివేశంగలవారికి కొంత విరాళం- కొంత దీర్ఘవాయిదాలతో అప్పులుగా ఇచ్చి వారికో పరిశ్రమ పెట్టుకొని వారిజీవనం వారు స్వతంత్రంగాచేయు వసతులు కలిగింపదగునని, కాంతికిక శిబిరముల నమూనాలో ఆ సహాయము- పరిశ్రమలు నుండదగునని విన్నవించితిని

ఇందువల్ల కాంగ్రెసు సేవకులకు సహాయం చేయుటేగాక కాంగ్రెసు ఆదర్శములలోని కుటీర పరిశ్రమలూ ప్రోత్సహించుటకును వాటికీ- నేటికీ నా అభిప్రాయాలికే

ఈ విషయములను ప్రభుత్వమూ- కాంగ్రెసువాదులూ- కాంగ్రెసు కార్యకర్తలూ- సేవకులూ- అధినేతలూ- సూక్ష్మంగా ఆలోచింపగోరెదను. కాంగ్రెసువాదులు పైన నేను సూచించిన అవధులలో మాత్రమే బహుమతులను కోరుట - ఉంచుకొనుట న్యాయము ప్రభుత్వమేమో ఈ పథకమును పూర్తిగా నాపివేయతగినట్లు సంస్కరింపవలెనని నా అభ్యర్థన.

శ్రీ వినోబా భావే అమూల్య సందేశం

(5-వ పేజీ తరువాయి)

అర్థము చేసికొనుట అవసరము. ఈ కార్యక్రమము మహా పవిత్రమైనదని పూర్వకాలమున యజ్ఞములలో ప్రజలందరూ ఏ విధముగా భాగము తీసికొనుచుండిరో అటులనే యిందు ప్రజలందరూ భాగము తీసికొనవలయునని వినోబాజీ కోరిక అందువలనే దీనిని యజ్ఞమనిరి. ఆయన దానము ధనవంతులనుండి మాత్రము గ్రహింపక భూస్వాము లందరినుండి గైకొనుచున్నారు. శక్త్యానుసారము అందరు దానము చేయుచున్నారు. వినోబాజీ పొందుచున్న దానములలో ఎక్కువ మొత్తము సామాన్యభూస్వాముల చేతనే చేయబడినదనుట హర్షించవలసిన విషయము.

భూదాన యజ్ఞమున అర్థము గ్రహింపవలసిన రెండవ శబ్దము దానశబ్దము. దానశబ్దము వినోబాజీ ఒక విశిష్ట అర్థమున ఉపయోగించుచున్నారు. దానమనగా సమవిభాగము. యాచన దానముకాదు. యాచనచే దీనములను దీనులను చేయుట ఆయన ఆదర్శము కాదు ప్రజలకు దేవుని సృష్టిపై సమానాధికారము గలదని, గాలి, వెలుతురు, నీరు ఏవిధముగా ప్రజలందరు నిరాటంకముగా వాడుకొనుచున్నారో అట్లే భూమి కూడా దేవుని సృష్టియని, ప్రజలందరకు దానిపై సమాన హక్కుగలదని వినోబా విచారము. ఈ సిద్ధాంత ప్రచారమే ఆయన పాదయాత్రా దర్శము.

ఆయన గ్రామ గ్రామము న ఈ క్షేమ సిద్ధాంతమునే ప్రజల మనస్సున నాటునట్లు చేయుచున్నారు. దేశము నందలి ప్రజలందరు సోదరులని సమాజ శాంతి సౌఖ్యములలోనే వ్యక్తి సుఖము గలదని స్వార్థము మరచి తోటి బీద సోదరునికై త్యాగము చేయగల హృదయ వైశాల్యము పాఠింపవలెనని వారు ప్రజలకు బోధించుచున్నారు. అందువలనే భూమి హీనులు భూస్వాములందరు కుటుంబము నందలి హక్కుదారుగా ఎంచి దానము చేయవలెనని చెప్పుచున్నారు. ఇట్టి భావనా పరివర్తన మానవుల హృదయములలో కల్గినచాడు ఆర్థిక సమానత ఏర్పడి శాంతి సౌఖ్యములతో దేశము అలరారగలదని ఆయన విశ్వాసము.

శ్రీ వినోబా ప్రేమ సందేశమును దేశమంతా అంగీకరించిన దనట నిర్వివాదాంశము. హైదరాబాదులోని తెలంగాణాలో కమ్యూనిస్టు అలజడులు జరుగుచున్న రోజులలో గత సంవత్సరము శాంతి సందేశము గైకొని వినోబా పాదయాత్ర చేయుచూ భూదానము చేయుమని ధనవంతులను కోరుట ప్రారంభించినపుడు ప్రజ